ప్రజాశక్తి
సోమవారం 2 సెప్టెంబర్ 2024



సింగిల్ విండో విధానం అమలు : ఎస్‌పి

నెల్లూరు : వినాయక ఉత్సవాలకు సంబంధించిన అన్ని రకాల అనుమతులను మంజూరు చేసేందుకు ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి సింగిల్ విండో విధానంతో సులభతరం చేసిందని ఎస్‌పి జి. కృష్ణకాంత్ తెలిపారు.ఆదివారం ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో గణేష్ ఉత్సవాలను నిర్వహించదలిచివారు ఈ సింగిల్ విండో విధానంలో "7995095800" అనే వాట్స్ యాప్ నంబర్ ద్వారా వివరాలు వెబ్‌సైట్‌లో నమోదు చేసి మీ సేవలో చలాన రుసుం చెల్లించి, అనుమతులు పొందాలని సూచించాచరు.

నగరంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధల నడుమ ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసుకొనేవిధంగా నిర్వాహకులు వ్యూహరచనలు చేసుకోవాలని ఎస్‌పి జి.కృష్ణకాంత్ పిలుపు నిచ్చారు. ఆదివారం వినాయక చవితి సందర్భంగా గణపతి మండప నిర్వాహకులు పాటించాల్సిన సూచనలు సూచనలు వివరించారు.

ఎస్‌పి కృష్ణకాంత్

వైసిపి పుట్టి మునుగుతోందా..!

◆టిడిపి గూటికి వైసిపి కార్పొరేటర్లు
◆'కోటంరెడ్డి ' గేట్లు తీసేశారా..
◆నేతలు, కార్యకర్తలను వదిలేసిన వైసిపి

నెల్లూరు
నగరంలో రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. 2024 ఎన్నికలకు ముందు నువ్వా, నేనా అంటూ పోటీపడిన వైసిపి, టిడిపి ఎన్నికల తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోతున్నాయి. వైసిపి నేతలు, కార్యకర్తలు, కార్పొరేటర్లు ఆపార్టీని వీడు తున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన వైసిపి అభ్యర్థులు ఇప్పుడు కనిపించకుండా పోయారు. ఐదేళ్లు చేసేది లేక అధికారపార్టీ వైపు చూస్తున్నారు. నిన్నటి వరకు ఎవరిని పార్టీలోకి చేర్చుకోమని చెప్పిన కోటంరెడ్డి సోదరులు గేట్లు తీసేయడంతో నెల్లూరు రూరల్, నగరం లోని కార్పొరేటర్లు టిడిపిలో చేరుతున్నారు. మరి కొందరు వైసిపి నేతలు, టిడిపిలో చేరడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి
వైసిపి నేతలు, కార్యకర్తల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. గత ఎన్నికల్లో మేం చూసుకుంటాం...నేనున్నా అంటూ పోటీచేసిన అభ్యర్థులు అందుబాటులో లేకుండా పోయారు. నెల్లూరు ఎంపిగా పోటీచేసిన విజయసాయిరెడ్డి ఓడిపోయినప్పటి నుంచి నెల్లూరు మోహం చూడలేదు. నెల్లూరు రూలర్ నుంచి పోటీచేసిన ఆదాల ప్రభాకర్‌రెడ్డి అడపా, దడపా వచ్చి వెళ్తున్నారు. నెల్లూరునగరం తనదేనని చెప్పి మరో అభ్యర్థిని పోటీలో దింపిన పి. అనిల్‌కుమార్ యాదవ్ ఎవరికీ అందుబాటులో లేకుండా పోయారు. చెన్నయ్, విదేశాల్లోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. ఇలాంటి సమయంలో గత ఎన్నికల్లో పార్టీ తరుపున పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు దిక్కెవరనే పరిస్థితి ఏర్పడింది. నెల్లూరు నగరంలోని 54 మంది కార్పొరేటర్లు వైసిపి తరుపున గెలిచినవారే. కోటంరెడ్డి పార్టీని వీడిన తర్వాత కొందరు అటు, ఇటు మారారు. ఎన్నికల సమయంలో కోటంరెడ్డి సొదరులతో కొందరు వివాదాలు పెట్టుకున్నారు. వైసిపి మళ్లీ అధికారంలోకి వస్తుందని, ఎంపి, ఎంఎల్ఎలు అండగా ఉంటారని భావించి కొందరు అతిగా వ్యవహరించారు. ఇప్పుడు పార్టీ ఘోరంగా ఓడి పోవడంతో పోటీచేసిన అభ్యరుథలు తలోదారిలో వెళ్లిపోయారు. జిల్లాలోనూ, నగరంలో కొందరు నేతలు, ప్రజా ప్రతినిధులు టిడిపి గూటికి చేరడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. నిన్నటి వరకు నెల్లూరు రూరల్ నుండి ఎవరిని పార్టీలోకి ఆహ్వానించనని, తెగేసి చెప్పిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కారొ ్వరేటర్లు టిడిపిలో చేరడానికి సిద్ధమ య్యారు. ఆదివారం ముగ్గురు కార్పొ ేంటర్లు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో పార్టీల చేరుతొన్న కార్పొరేటర్లు

నెల్లూరు నగరంలోనూ పలువురు నారాయణ సమక్షంలో టిడిపిలో చేరడానికి సిద్ధమవుతున్నారు. మేయర్ స్రవంతి విషయం ఇప్పటికీ కొల్కిరాలేదు. శ్రీధర్‌రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. నారా లోకేష్, నారాయణ చుట్టూ మేయర్ తిరుగుతున్నా శ్రీధర్‌రెడ్డి నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీని కాపాడుకోడానికి వైసిపి అధిష్టానం ప్రయత్నాలు చేస్తోంది. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు పి. చంద్రశేఖర్‌రెడ్డి పార్టీ వాయిస్ వినిపిస్తూ, భరోసా ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. మిగిలిన అభ్యర్థులను కలుపుకొని పార్టీ నేతలు, కార్యకర్తలకు భరోసా కల్పించాలని చూస్తున్నారు. ఇసుక విధానంపై ఆందోళనలకు వైసిపి సిద్ధమవుతోంది.

టిడిపి నేతల పరిస్థితి ఏమిటి..?
ఇప్పటికే టిడిపి నేతలు గగ్గోలు పెడుతున్నారు. వైసిపి నుంచి వచ్చిన నేతలతో తమకు ప్రాధాన్యత లేకుండా పోయిందని, గుర్తింపు లేదని, ఎలాంటి పనులు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాపితంగా టిడిపి నేతలకంటే, వైసిపి నుంచి వచ్చిన వారి హవానే కొనసాగుతొందని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. ఇది ఎన్నికలకు ముందు మాట, ఇప్పుడు టిడిపి గెలవడంతో అక్కడ నుంచి రాడానికి అనేక మంది పావులు కదుపుతున్నారు. ఎంఎల్ఎల మాట కోసం ఎదురు చూస్తున్నారు. నెల్లూరు కార్పొరేషన్‌లో దాదాపు వైసి ఖాళీ అవుతుందని తెలు స్తోంది. వీరందరూ టిడిపిలోకి వస్తే, ఇక్కడ గత ఎన్నికల్లో పోటీచేసి, ఓడిపోయి, పార్టీ నేతలుగా ఉన్న వారి పరిస్థితి ఏమటని ప్రశ్నిస్తున్నారు. ఈ పరిణామాలు, అటు వైసిపిని, ఇటు టిడిపిని కలవరపెడుతున్నాయి. ప్రభుత్వం వద్ద నిధుల లేకపోవడంతో ఎలాంటి పనులు జరిగే పరిస్థితి లేదని, కేవలం అధికారపార్టీ నేతలుగా మాత్రమే చలామణి అవాల్సి వస్తోంది.

నేడు విద్యా సంస్థలకు సెలవు

ప్రజాశక్తి-నెల్లూరు
నేడు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సెలవును ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ ఒ .ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్న దష్ట్యా సోమవారం సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

నేడు వైఎస్ఆర్ వర్ధంతి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :దివంగత మహనేత వైయస్. రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి వేడుకలను ఈనెల 2వ తేది ఉదయం10 గంటలకు వలేటివారిపాలెం వైసిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్సీపీ మండల పార్టీ ఆధ్యక్షులు పరిటాల వీరాస్వామి తెలిపారు. ఈ వర్ధంతి కార్యక్రమా నికి మండలం పరిధిలోని నాయకులు, కార్య కర్తలతో పాటు ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, జేసీఎస్ కన్వీనర్లు, సర్పంచ్లు, వివిధ హెూదాలలో ఉన్న వైసిపి శ్రేణులు హాజరు కావాలని కోరారు.

సాంస్కృతిక కార్యక్రమాలతో సామాజిక చైతన్యం

ప్రజాశక్తి-నెల్లూరు
సామాజిక చైతన్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు కీలక భూమిక పోషిస్తాయని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు యుటిఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా స్థాయి సాంస్కృతిక రంగం పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ప్రజారోగ్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టరు ఎం.వి.రమణయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాంస్కృతిక రంగం సమాజాన్ని చైతన్యపరచడంలో ముఖ్య భూమిక పోషించాలన్నారు. ఉపాధ్యాయులు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులకు తీసుకువెళ్లాలని పిలుపు నిచ్చారు. సాంస్కృతిక రంగం ద్వారా సమాజ చైతన్యాన్ని సంఘ చైతన్యాన్ని కలిగించడం సాధ్య మౌతుందన్నారు. సాంస్కృతిరంగం జిల్లా స్థాయిలో 11 విభాగాలలో పోటీలు నిర్వహిం చారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు అక్టోబర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొ నేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లా ప్రథమ ద్వితీయ తతీయ స్థానాలు పొందిన వారికి ఈ జిల్లా మహాసభల సందర్భంగా బహుమతులు అందజేస్తామని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు వివి శేషులు జిల్లా కోశాధికారి ఏ మురళీధర్ రావు, జిల్లా గౌరవాధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు , యుటిఎఫ్ జిల్లా సాంస్కతిక కమిటీ బాధ్యులు బొమ్మలాట పార్వతీశం, పి.గోపినాథ్, ఏ. విజయకుమార్ ,ఎస్. సుబ్రహ్మణ్యం ,బి. నాగరాజు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సంగీత విద్వాంశులు ,సంగీత టీచర్లు వి. లక్ష్మీ భవాని ,ఎం. లక్ష్మీ కామాక్షి ,కె. అరుణ కుమారి, ప్రజా నాట్య మండలినాయకులు పి. విజయకుమార్ ,టి.ఎ స్వామి డి. శ్రీధర్ వ్యవహరించారు. జిల్లా శాఖ నుంచి యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ సమన్వయకర్తగా వ్యవహరించారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

పార్టీని మోసం చేస్తే భవిష్యత్తు ఉండదు..!

జగన్ వెంటనే ఉంటా .. ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి
పార్టీని మోసం చేసిన ఎవ్వరికీ భవిష్యత్ ఉండదని , ప్రజలు వారిని విశ్వసించరని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆపార్టీ జిల్లా కార్యక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో గెలవని వారిని గౌరవించి సామాజిక న్యాయం లో భాగంగా అణచి వేయబడుతున్న వర్గాల వారిని సైతం గుర్తించి రాజ్యసభ, శాసనమండలికి పంపితే. ఎంపి బీద మస్తాన్‌రావు, ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి జగన్‌మోహన్‌రెడ్డిని మోసం చేశారన్నారు.. చంద్రబాబు హామీలను అమలు చేయలేక పార్టీ పిరాయింపులను ప్రోత్సహించి..డైవర్షన్ పాలిట్రిక్స్ చేస్తున్నారని విమర్శించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలలు అవుతున్నా అమ్మ ఒడి ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ అని చెప్పి.. ఇప్పటి వరకు ఒక్కటీ అమలు చెయ్యలేదన్నారు. పార్టీని అధినేత జగన్‌కు నమ్మక ద్రోహం చేసిన వారికి భవిష్యత్తు ఉండదనే విషయాన్నీ పార్టీ మారే వాళ్లు గుర్తు పెట్టుకోవాలన్నారం. సీనియన్ నాయకులు బల్లి దుర్గా ప్రసాద్‌ను టీడీపీ నిర్లక్ష్యం చేస్తే.. 2019లో జగన్ టికెట్ ఇచ్చి ఎంపిగా గెలిపిం చుకున్నారని, అయన మరణంతరం కుమా రుడు బల్లి కళ్యాణ్ చక్రవర్తికి ఎమ్మెల్సి ఇచ్చారన్నారు. అలాంటి వ్యక్తి ఎందుకు పార్టీని వీడారో చెప్పాలన్నారు. తాను రాజకీయాల్లో ఉన్నంత వరకు జగన్‌మోహన్‌రెడ్డితోనే ఉంటానని, ఇందులో ఎలాంటి మార్పు లేదన్నారు. భవిష్యత్‌లో చూస్తారని తెలిపారు.

ఎంఎల్‌సి పి చంద్రశేఖర్‌రెడ్డి

మాట్లాడుతున్న పీడీ శ్రీనివాసరావు

'ఉపాధి' పనులపై సమీక్ష

ప్రజాశక్తి-కందుకూరు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీల వలసలను నిర్మూలిం చడానికి ముఖ్య ఉద్దేశంమనీ డ్వామా పీడీ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సి ఎల్ అర్ సి కార్యాల యంలో ఎపిఒ, ఈసీ, టి ఏ, బిఎఫ్టీల సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 10వ తేదీ లోగా కూలీలు సంఖ్యను పెంచాలని ఆయన పేర్కొన్నారు. ఉద్యాన ప్లాంటేషన్, హౌసింగ్ తదితర వాటి గురించి అధికారులు సిబ్బంది నుంచి వివ రాలను అడిగి తెలుసుకున్నారు.ఇన్‌ఛార్జి ఎంపిడిఒ వెంకటేశ్వరావు, ఇన్‌ఛార్జి ఎపిడి బాబురావు, ఎపి ఒలు ఉమామహేష్, అబ్దుల్లా, వెంకటేశ్వర్లు, సమీర్ భాష, సుజాత, టిఎలు, ఈసీలు, బి ఎఫ్ టి లో పాల్గొన్నారు.

గేదెను కాపాడిన అగ్నిమాపక సిబ్బంది

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని కేసరగుంట కాలనీ, గౌతమ్ స్కూల్ సమీపంలో ఉన్న నేల బావిలో ఆదివారం గేదే పడి విలవిలలాడుతున్న ఘటనను స్థానికుడు వీరాచారి గుర్తించారు. విషయాన్ని అగ్నిమాపక శాఖ సిబ్బదికి తెలిపారు. ఫైర్ అధికారి బి .వెంకటేశ్వర్లు.యల్‌యఫ్‌ఎం బి. పూర్ణచంద్రరావు తమ సిబ్బందితో వచ్చారు. నేలబావి దగ్గరకు వచ్చి తాళ్ల సహాయంతో చాకచక్యంగా గేదెను బయటకు తీశారు.. దీంతో గేదే ప్రాణాలను కాపాడిన అగ్నిమాపక శాఖ సిబ్బందిని స్థానికులు అభినందించారు. అగ్నిమాపక సిబ్బంది కె. అజయ్ కుమార్, జి. రమేష్, ఆర్. రమేష్, కె .రమేష్ లు పాల్గొన్నారు.

మంత్రి 'డోలా'కు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు : మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని ఆదివారం తన నివాసంలో కందుకూరు పట్టణానికి చెందిన తల తోటి మస్తాన్ మర్యాద పూర్వకంగా కలిశారు. కందుకూరుకు చెందిన అంబటి మాధవరావు అల్లుడు , జరుగుమల్లి మండలం సదుగుపాడు గ్రామానికి చెందిన పర్రె వెంకటకష్ణ హైదరాబాద్లో కొన్ని రోజుల కిందట యాక్సిడెంట్ అయ్యి చికిత్స పొందుతున్న సందర్భంగా అతనికి సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయాలని స్వామిని కోరినట్లు మస్తాన్ తెలిపారు. టిడిపి సింగరాయకొండ పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి రామకష్ణ, కె రాజు,టిడిపి నాయకులు భూసిరాజు, గుమ్మడి మాల్యాద్రి, భూసి మాల్యాద్రి తన వెంటే ఉన్నారు.

ఎస్ఐని సన్మానిస్తున్న గోపాల్‌రావు

ఎస్ఐ సుభానికి సన్మానం

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ సుభానిని మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు కలిశారు. ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఎస్ఐను వేముల గోపాలరావు సత్కరించారు. టిడిపి నాయకులు నారిబోయిన నారాయణ, ముత్తులూరి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పెద్ద పవని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య టిడిపి నాయకులు రఫీ తదితరులు ఎస్ఐని కలిసి శాలువాతో సత్కరించారు.

ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ ప్రాంతంలోని బడ్జెట్ స్కూళ్ల సమస్యల పరిష్కారానికి తన వంతుగా ఎప్పుడూ ముందుంటానని రూరల్ శాసనస భ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని మాగుంట లేఔట్ హెచ్ఎన్ఆర్ కళ్యాణమండపంలో ప్రయివేటు స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ స్కూళ్ల నిర్వహణలో నిర్వాహకులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్కూల్స్ యజమానులుగా, టీచర్లగా వ్యవహరిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు బడ్జెట్ స్కూల్స్ ద్వారా మెరుగైన విద్య అందుతుందన్నారు. నిబంధనలని మరో కారణంతో బడ్జెట్ స్కూల్స్ జోలికొస్తే తాము సహించేది లేదన్నారు. కరోనా కష్టకాలంలో ప్రైవేట్ స్కూల్స్ నిర్వాహకులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. రూరల్లో సంబంధించి ఏ సమస్య వచ్చిన తన దష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రైవేట్ స్కూల్స్ నిర్వాహకులకు సంబంధించి హెల్త్ కార్డులు, ఇళ్ళ స్థలాలు అందించేందుకు కషి చేస్తామన్నారు. నెల్లూరు రూరల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ఎన్ఆర్ పీఎస్ఏ) కార్యవర్గ సభ్యులు షంషుద్దీన్, గౌరవ అధ్యక్షుడు ఆంగ్లోఫీల్ మల్లి ఖార్జున రెడ్డి, అధ్యక్షుడు: శ్రీనివాస సుబ్బయ్య, జనరల్ సెక్రెటరీ విజ్ఞాన్ సుధాకర్, ట్రెజరర్, వోవెల్ వేణు, ఉపాధ్యక్షులు సాయి చైతన్య, హరినాథ్, కెబీఆర్ భాస్కర్ రెడ్డి, సభ్యులు ప్రమీల,ఎయిమ్స్ మస్తాన్, ఎస్ .వి. ఎస్..రెడ్డి బెవింగ్ టన్ భాస్కర్, షిర్డీ కష్ణబాబా, అమీర్ జాన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి

బిసి సంక్షేమాధికారికి సన్మానం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
నెల్లూరు బిసి సంక్షేమ, సాధికారత అధికారి యమ్మనూరి వెంకటయ్యకు ఆదివారం ఘనంగా సన్మా నం జరిగింది. వెంకటయ్య ఉద్యోగ విరమణను పురస్కరించుకుని బిసి సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షు లు మన్నెం రాము గౌడ్ యమ్మనూరి వెంకటయ్య దంప తులకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛమ్ అందించి ఘనం గా సత్కరించారు.రాము గౌడ్ మాట్లా డుతూ బీసీల సంక్షేమానికి, సాధికారతకు వెంకటయ్య చేసిన కృషిని కొనియాడారు. రాము గౌడ్ తో పాటు బీసీ సంక్షేమ సంఘం నెల్లూరు న్యాయవాద విభాగం అధ్యక్షులు పూనమల్లి రామకష్ణ,, మహిళా వి భాగం అధ్యక్షురాలు ముంగర శైలజ, గౌడ్ సంఘం యు వత జిల్లా అధ్యక్షులు నడవల ఉదయ్ భాస్కర్ గౌడ్, నె ల్లూరు నగర మహిళా అధ్యక్షులు దాసరి వసంత తదిత రులు వెంకటయ్య దంపతులను ఘనంగా సన్మానించారు.

ప్రయివేటు కేసు నమోదు

ప్రజాశక్తి-నెల్లూరు : గత ప్రభుత్వ హాయంలో నగరంలోని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.సి పెంచలయ్య కు చెందిన కారును రాత్రి వేళలో క్రేన్ సహాయంతో అక్రమంగా తీసుకెళ్లారని అప్పటి ఐటిడిఏ పిఒ మందారాణి, దర్గామిట్ట పోలీసు స్టేషన్ సుబ్బారావులపై యానాదుల సంక్షేమ సంఘం కోర్టును ఆశ్రయించింది. దీనిపై ప్రయివేట్ కేసు నమోదు చేయాలని కోర్టు పోలీసులను ఆదేశించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.సి పెంచలయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు-యానాదుల సమస్యలపై పోరాటాలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్న సమయంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు తన కారును తీసుకెళ్లారన్నారు. అక్రమ పద్ధతులు అవలంభించిన మాజీ ఐటిడిఏ పిఒ, అప్పటి దర్గామిట్ట సిఐ పై కేసు నమోదు చేయాలని కోర్టును ఆశ్రయించి కేసు నమోదు చేయించామన్నారు.

ఎస్ఐ వీరేంద్రబాబుకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండల జనసేన పార్టీ గౌరవాధ్యక్షులు, తోటపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కోసూ రు నారాయణ గౌడ్ ఆదివారం నూతన ఎస్ఐ వీరేంద్ర బాబును కలిశారు. నారా యణ గౌడ్ ఎస్ఐ వీరేంద్ర బా బును పోలీసు స్టేషన్లో మర్యాద పూర్వంగా కలిసి, శుభా కాంక్షలు తెలిపారు. ఎస్ఐ వీరేంద్ర బాబు మాట్లా డుతూ మండలంలో శాం తిభద్రతలను కా పాడే విషయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, మండల ప్రజలు సహకరిం చాలని కోరారు. జనసే నాయకులు కార్యాకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఐకి అభినందనలు తెలుపుతున్న నారాయణ గౌడ్

బిటిఎ నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని విఆర్‌సి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉపాధ్యాయ సంఘం బిటిఎ ఆధ్వర్యంలో ఉద్యోగుల పాలిట విద్రోహ దినం సెప్టెంబర్ 1 పురస్కరించుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమం బిటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ మాట్లాడారు. రాష్ట్ర నాయకులు మాల్యాద్రి మనోజ్ , బ్రహ్మయ్య ,తిరుపతయ్య , రఘు,ఖాజా రహమతుల్లా ,మల్లికార్జున, మాధవ , రాజశేఖర్, చెన్నకేశవ ,చక్రపాణి ,రవీంద్రనాథ్, రాంబాబు, శివ నాగులు ఉన్నారు.

శివయ్యకు ఎస్ఐగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
తోటపల్లిగూడూరు పోలీసు స్టేషన్లో ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కె. శివయ్యకు ఎస్ఐగా ఉద్యోగోన్నతిలభిం చింది.జిల్లాలో ఇరవై నాలుగు మంది ఏఎస్ఐలకు ఎస్ఐ లుగా పదోన్నతులు లభించాయి. ఈ మేరకు గుంటూ రు రేంజ్ ఐజి నుంచి ఆదివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. జిల్లా యస్. పి. కష్ణ కాంత్ సిబ్బంది యొక్క సంక్షేమం, శాఖాపరమైన సౌకర్యాల పరంగా పోలీస్ శాఖలో ఖాళీల ఆధారంగా పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో ఏఎస్ఐ శివయ్యకు ఎస్ఐగా పదోన్నతి లభిం చింది. ఎస్ఐగా పదోన్నతి పొందిన శి వయ్యకు టీపీగూడూరు ఎస్ఐ వీరేం ద్ర బాబు, సహచర పోలీసులు శుభా కాంక్షలు తెలిపారు.

శివయ , ఎఎస్ఐ

నిరసన తెలుపుతున్న ఎపిటిఎఫ్ నాయకులు

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ఉద్యోగుల నుంచి ఎటువంటి కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కె ఎం రియాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం కలెక్టరేట్ వద్ద సిపిఎస్ అమలు రోజును విద్రోహ దినంగా పాటిస్తూ ఎపిటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్లు పెట్టుకుని నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కే యం డి రియాజ్ మాట్లాడారు. పెన్షన్ అనేది భిక్ష కాదు ఉద్యోగి యొక్క హక్కు అని సాక్షాత్తు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బలవంతంగా అమలు చేస్తున్న సిపిఎస్ విధానం ఉద్యోగులకు గుది బండగా మారిందన్నారు. ఇప్పటికైనా కాంట్రిబ్యూషన్ లేనటువంటి పాత పెన్షన్ విధానం మాత్రమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం పిచ్చిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా 117 జీవోను వెంటనే రద్దు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి ప్రాథమిక విద్యారంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ వి కష్ణారెడ్డి, ఉపాధ్యాయ ప్రగతి సంపాదక వర్గ సభ్యులు జుల్ఫికర్ అలీ, రాష్ట్ర, జిల్లా బాధ్యులు బాలత్రిపుర సుందరి, రాజశేఖర్, కోటేశ్వరరావు, సుంకు వెంకటేశ్వర్లు, మురళీకష్ణ కరీం మొహిద్దిన్ , జనార్ధన్ , రవి, గుప్తా, సుధీర్ బాబు, రఘు, అబ్బూరి శ్రీనివాసులు, రామ్మోహన్ రెడ్డి ప్రసాద్ రావు, భార్గవ పాల్గొన్నారు

ఆగిన వర్షాలు

ప్రజాశక్తి-కందుకూరు : గత మూడు రోజులుగా ముసురు పట్టి కురిసిన వర్షాలు ఆదివారం నిలిచాయి. గురువారం రాత్రి ప్రారంభమైన వర్షాలు శనివారం తెల్లవారు జాము వరకూ కురుస్తూనే ఉంది.. జల్లులు జల్లులుగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజల జీవనానికి అంతరాయం కలిగింది. వర్షాల వల్ల జామాయిల్ ,సరవి, సోపాట వంటి పంటలకు ఉపయోగ కలిగింది. ఆదివారం ఉదయం 10 వరకు కందుకూరు రెవన్యూ డివిజన్లో 136. 2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కందుకూరు మండలంలో 31 మిల్లీమీటర్లు, వలేటి వారిపాలెం మండలంలో 27.4 మిల్లీమీటర్లు ,లింగసముద్రం మండలంలో 16 మిల్లీమీటర్లు ,గుడ్లూరు మండలంలో 15.2 మిల్లీమీటర్లు, ఉలవపాడు మండలంలో 20.8 మిల్లీమీటర్లు, వరికుంటపాడు మండలంలో 14.6 మిల్లీమీటర్లు, కొండాపురం మండలంలో 11.2 మిల్లీమీటర్లు వర్షం కురిసింది.

ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని స్వర్ణ ప్యాలెస్‌లో బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం టీచర్ ట్రెనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సైకాలజిస్టులు వెంకట దిలీప్, స్ఫూర్తీ పాల్గొని నేటి సమాజానికి అనుగుణంగా విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ఎలా ఉండాలనే దానిపై వారి విలువైన సలహాలు, సూచనలను ఉపాధ్యాయులకు ఇచ్చారు. ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థల ఛైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని, విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకత వెలికితీయాలని తగు సూచనలు, సలహాలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి. బాల భాస్కరరావు, బి. నరేంద్ర బాబు, షియాజ్, రాంబాబు,ఉందుకూరు స్కూల్ డీన్ రామారావు, ప్రిన్సిపాల్స్ మల్లికార్జున, నజీర్, సునీత,కనిగిరి ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ , కందుకూరు,కనిగిరి విద్యాసంస్థల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ శిక్షణను ప్రారంభిస్తున్న ఉన్నం భాస్కరరావు

ఎపిటిఎఫ్ నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్‌లు ఆమోదయోగ్యం కాదని ఉద్యోగుల నుండి ఎటువంటి కాంట్రిబ్యూషన్ లేని పాతపెన్షన్ విధానాన్ని మాత్రమే అమలు చేయాలని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎ.సురేంద్ర రెడ్డి డిమాండ్ చేశారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఆదివారం ఉదయం ఆత్మకూరులోని బి.ఎస్.ఆర్. సెంటర్ వద్ద సెప్టెంబర్ 1 సిపిఎస్ అమలు రోజున విద్రోహ దినంగా పాటిస్తూ ఎపిటిఎఫ్ ఆత్మకూరు డివిజన్‌శాఖ ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్‌లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ పెన్షన్ అనేది భిక్ష కాదని.. ఉద్యోగి హక్కు.. అని సాక్షాత్తు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బలవంతంగా అమలు చేస్తున్న సిపిఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. ఉద్యోగుల నుండి ఎటువంటి కాంట్రిబ్యూషన్ లేనటువంటి పాత పెన్షన్ విధానం మాత్రమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఆర్.వెంకటేశ్వర్లు రెడ్డి, జిల్లా బాధ్యులు ఆర్.రామసుబ్బారెడ్డి, సిహెచ్ మల్లికార్జున రెడ్డి, ఎస్‌కె సంధానీ భాషా, కె.పెంచలయ్య, పి.మల్లికార్జునరావు, జి.ప్రసాద్ రెడ్డి, ఎం.శ్రీనివాసులు రెడ్డి, జి.రామిరెడ్డి, ఏ వెంగయ్య, వై రమణారెడ్డి, వైజి శివరామిరెడ్డి, ఎస్ శివరామిరెడ్డి, టి సురేష్, ఎం.రత్నారెడ్డి, వై హరికష్ణ, నారాయణ, ఎపి వెంకటరెడ్డి, అయ్యన్న, శ్రీహరి, మోహన్‌రెడ్డి, పి.మాల్యాద్రిరెడ్డి, కృష్ణారెడ్డి, దయాకర్, పి.సి.పెంచలయ్య, నరసారెడ్డి, రాఘవరెడ్డి, మదార్, రవి, తిరుపతి రెడ్డి, ప్రభుదాసు, ప్రభుకుమార్, రహీం, రహిమాన్, విజయ్ కుమార్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ఎపి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సిపిఎస్‌ను ప్రవేశ పెట్టిన సెప్టెంబర్ 1వ తేదీని నిరసన దినంగా పాటిస్తూ, పాత తాలూకా కేంద్రమైన ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎస్‌ను ప్రవేశ పెట్టిన ప్రభుత్వాలు "ఉద్యోగుల జీవితానికి గొడ్డలి పెట్టు" అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టాలనుకుంటున్న యుపిఎస్‌ను కూడా వెంటనే ఉపసంహరించుకొని, ఒపిఎస్‌ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఎపిటిఎఫ్ అధికార పత్రిక ఉపాధ్యాయ సంపాదక వర్గ సభ్యులు గురునాథ శర్మ మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేయాలని, అదేవిధంగా ఒపిఎస్‌ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ గొబ్బిళ్ళ కృష్ణయ్య, కటారి నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు రామారావు, రఘునాథ రెడ్డి, కావలి మండలం అధ్యక్షులు రఘునాధరావు, ప్రధాన కార్యదర్శి బూచి మధుసూదన్ రావు, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి జి.సంజీవ్ కుమార్, కావలి పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జలదంకి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాయకులు రమణ కుమార్, జగన్, రత్నం, శివకుమార్ రెడ్డి, కందుకూరు డివిజన్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రై సైకిళ్లు అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.సతీష్, డాక్టర్ ఉషారాణిల సౌజన్యంతో ఉషా నర్సింగ్ హోమ్‌లో శనివారం రాత్రి 12మంది దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ సతీష్, డాక్టర్ ఉషారాణి కావలి ప్రజలకు వైద్యసేవలతో పాటుగా సమాజసేవలో కూడా పాలు పంచుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో రోటరీ బాధ్యులు రొటేరియన్ ఏరియన్ డాక్టర్ కె.మాధవరెడ్డి, రోటరీ ప్రెసిడెంట్ రొటేరియన్. ఎస్.సత్యంత, సెక్రటరీ రొటేరియన్ మొగల్ సలీంబేగ్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో రొటేరియన్, డాక్టర్ విజయ భాస్కర్, డాక్టర్ సతీష్, రెడ్‌క్రాస్ ఛైర్మన్ డి.రవిప్రకాష్, సంయుక్త సంస్థ సురేంద్ర, రోటరీ సభ్యులు కె.గోపీకృష్ణ, ఎం.వెంకటసుబ్బయ్య, సిహెచ్.వెంకట, కె.హరినారాయణ్, జి.రమేష్ రెడ్డి, జి.సురేష్ రెడ్డి, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రతిఒక్కరు తప్పనిసరిగా ప్రతిరోజు అరగంట పాటు వ్యాయామం చేయాలని బిట్రగుంట రైల్వే హాస్పిటల్ వైద్య అధికారి ప్రభాకర్ తెలిపారు. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ క్రీడా మైదానంలో ఆదివారం వాకర్ అసోసియేషన్ సభ్యులు, రైల్వే డ్రైవర్ మహేశ్ చౌదరి ఉద్యోగ ట్రాన్స్‌ఫర్ సందర్భంగా ఏర్పాటు చేసిన ట్రీట్‌లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ గౌరవఅధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, వాకర్స్ అసోసియేషన్ ఫౌండర్ కందుర్తి శ్రీనివాసులు, రైల్వే డాక్టర్ ప్రభాకర్ మాట్లాడారు. కార్యక్రమంలో బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మస్తాన్ శ్రీనివాసులు, సత్యం, జనార్ధన్, గోపిరెడ్డి శ్రీహరి బాబు, మనోహర్ బాబు, కృష్ణారెడ్డి, శేఖర్ బాబు, జర్నలిస్ట్ ప్రభాకర్ రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, రైల్వే విశ్రాంతి ఉద్యోగులు, ఆర్మీ ఉద్యోగులు, పిల్లలు, యువకులు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ అధికార ప్రతినిధి, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు వేములపాటి అజయ్‌కుమార్ సూచనల మేరకు ఆదివారం కావలిలో 29వ వార్డు, 26వ వార్డులలో మొక్కలు పంపిణీ చేసినట్టు జనసేన జిల్లా కార్యదర్శి సమ్మును వెంకటసుబ్బయ్య తెలిపారు. మొక్కలు పంపిణీ కార్యక్రమంలో సుమారు 100 మొక్కలను పట్టణ పౌర సాయిబాబ్ అధ్యక్షులు, హాస్పిటల్ డైరెక్టర్ కావలి పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు అలా శ్రీనాథ్ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి కిష్టయ్య తోట శరన్, జానీ, వీర మహిళ కందుల లక్ష్మీలత మొదలగు వారి చేతుల మీద మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తోట రాజేష్, సయ్యద్ సాజిద్, షమీ, ఖలీల్, శీను, ఇమ్మాన్యుయేల్, వీర మహిళ చంద్రకళ, వీర మహిళలు పాల్గొన్నారు.

నైతిక విలువలు కలిగుండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : నైతికతే నిజమైన స్వేచ్ఛ అని జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం అధ్యక్షురాలు షేక్ ఆసియా పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పట్టణంలోని దిలార్ బావి వీధి నూర్ మసీద్ సమీపంలో ఉన్న మదరసాలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "నైతికతే నిజమైన స్వేచ్ఛ" అనే నినాదంతో 1వతేదీ నుండి 30వతేదీ వరకు ఉద్యమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిఒక్కరి హక్కులు కాపాడేందుకు ఈ ఉద్యమం ముందు సాగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు అల్మానియా, ఆమీరా, ముహమ్మది, రిహానా, వసీమా, రుక్సానా, హీనా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : సమాజంలో జరిగే అశ్లీలత, అసాంఘిక, అశ్లీల అరాచక అశాంతి, పనులకు వ్యతిరేకంగా "నైతికతే నిజమైన స్వేచ్ఛ" అనే నినాదంతో జమాతే ఇస్లామీ హింద్ కావలి శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఒక ఉద్యమం కావలి ప్రాంతంలో నిర్వహిస్తున్నట్లు జమాతే ఇస్లామీ హింద్ కావలి కన్వీనర్ పాతిమా మహమ్మద్ తెలిపారు. పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో ఆదివారం ఆమె ఆ సంస్థ సభ్యులు ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. కావలి కార్యదర్శి సభ్యులు బుష్రా, నూర్జహాన్, షాహీనా, హబీబా, ఇస్మత్, సమయ్య, షకీలా, తదితరులు పాల్గొన్నారు.

జనసేన యువకులకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-జలదంకి : జనసేన పార్టీకి సంబంధించిన అన్నవరం యువకులకు ఆ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సిద్ద అన్నవరం కృతజ్ఞతలు తెలియజేశారు. రక్తదాన కార్యక్రమం అన్నవరం జనసేన యువకులు, పవన్ జమాల్ బాషా, పత్తి సుబ్బారావు, చక్రాల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవర్ స్టార్ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా అన్నవరం గ్రామంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ముందుకు రావడం హర్షణీయమన్నారు. కావలి రెడ్‌క్రాస్ సొసైటీ సంబంధించిన వెంకటేశ్వర్లు, పద్మావతి, శేషమ్మ పర్యవేక్షణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో 50 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం టిడిపి రైతు అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు పూనూరు రామకృష్ణారెడ్డి, వెంకటేష్, శ్రీహరి, సునీల్, సల్మాన్, శ్రీనాథ్, కార్తీక్, వినయ్, వంశీ, ఆలూరు లోకేష్ రెడ్డి, జానీ, మెహిద్ వాహిద్ పాల్గొన్నారు.

నేడు పాఠశాలలకు సెలవులు

ప్రజాశక్తి-ఉదయగిరి : అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు సెలవులు ప్రకటించినట్లు ఎంఇఒ-2 టేట శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని భారీ వర్షాలు వరదల కారణంగా జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు సోమవారం సెలవు దినంగా ప్రకటించారని మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, జిల్లా ఉన్నత, ప్రభుత్వ ఉన్నత ప్రధానోపాధ్యాయులు అన్ని ప్రయివేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, కళాశాల ప్రిన్సిపాల్స్ ఈ విషయాన్ని గుర్తించాలన్నారు.

వర్షాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎపిఎస్‌పిడిసిఎల్ ఆత్మకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ప్రకటనలో తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ తడిసిన కరెంట్ స్తంభాలను ముట్టుకోరాదని తెలిపారు. తడిసిన చేతులతో స్విచ్ కానీ, మోటార్లు కానీ ముట్టుకోరాదన్నారు. విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్లను ముట్టుకోరాదన్నారు. విద్యుత్ లైన్లు చెట్లు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియజేయాలన్నారు. కరెంటు లైన్ కింద సెల్‌ఫోన్ మాట్లాడరాదన్నారు, ఇంట్లో వచ్చే సర్వీస్ వైర్ ఏమైన ఊడిపోతే ఆయనకు సంబంధించిన అధికారి జెఎల్ఎం, ఎఎల్ఎం, ఎల్ఎం, ఎఇ దృష్టికి తీసుకెళ్లాలని తెలియజేశారు.

దోమలు నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా దోమల నివారణకు ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారణి హుస్సేనమ్మ తెలియజేశారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కీటక జనిత వ్యాధుల భారిన పడేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ వ్యాధులకు గురికాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఆమె మాటల్లో...

ప్రశ్న. సీజనల్ వ్యాధులకు గురికాకుండా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. జిల్లాలో డెంగీ వ్యాధితో ఎంత మంది చికిత్సలు తీసుకున్నారు. మరణాలు ఏమైనా సంభవించాయా..?

జవాబు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమం నిర్వహించాలని పిలుపు నిచ్చింది. ఈ కార్యక్రమంలో మలేరియా, డెంగీ వ్యాధులను ఏ విధంగా అరికట్టాలి. ఈ వ్యాధులకు గురికాకుండా ఉండేందుకు ప్రజలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. ఈ సదస్సులు ప్రధానంగా తీసుకొని నగర, రూరల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. బిసి వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్‌కు చెందిన ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాం. ఆశాలు, ఎఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు, సూపర్‌వైజర్ల సహకారంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. 2023వ సంవత్సరంలో మలేరియా కేసులు 4 నమోదు కాగా ఈ ఏడాది ఇప్పటి వరకు 3 కేసులు నమోదయ్యాయి. 2023లో డెంగీ కేసులు 116 నమోదు కాగా, ఈ ఏడాది ఇప్పటి వరకు 58 కేసులు నమోదయ్యాయి. ఎటువంటి మరణాలు నమోదు కాలేదు.

ప్రశ్న. డెంగీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు ఎన్ని సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు ఎంత మంది నుంచి రక్తనమూనాలు సేకరించి పరీక్షలు చేశారు..?

జవాబు. డెంగీ కేసుల నిర్ధారణ పరీక్షలు నగరంలోని జిజిహెచ్, కావలి ఏరియా వైద్యశాల, కందుకూరు ప్రభుత్వ వైద్యశాల, ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలలో ప్రభుత్వం సెంటర్లను ఏర్పాటు చేసింది. ఈ సెంటర్లలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహించడంతోపాటు వైద్య చికిత్సలు అందజేస్తారు. జిల్లా వ్యాప్తంగా జనవరి నుంచి ఇప్పటి వరకు 4275 మంది నుంచి రక్తనమూనాలు సేకరించి డెంగీ నిర్ధారణ పరీక్షలు చేపట్టాం. వీరిలో కేవలం 58 మందికి మాత్రమే నిర్ధారణ అయింది. వీరికి చికిత్సలు అందజేసి పూర్తి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాం. నగర శివారు ప్రాంతాల్లో ఈ డెంగీ కేసులు నమోదు అవుతున్నాయి. ఏయే ప్రాంతాల్లో అయితే ఈ కేసులు నమోదు అవుతున్నాయో ఆయా ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తల సమిష్టి సహకారంతో రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేస్తున్నాం. డెంగీ పాజిటివ్ కేసు నమోదైన ప్రాంతానికి చుట్టుపక్కల ఉన్న నివాసాలల్లో సుమారు 50 రక్తనమూనాలు సేకరించి పరీక్షలు చేస్తున్నాం.

ముఖాముఖి

ప్రశ్న. ఈ సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు.. దోమతెరలు ఏయే ప్రాంతాల్లో పంపిణీ చేశారు..?

జవాబు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వారంలో ఒక రోజు తప్పని సరిగా డ్రైడే కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇంటింటి సర్వే నిర్వహించడంతోపాటు ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం, స్ప్రే కార్యక్రమం నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నాం. గ్రూప్ సమావేశాలు నిర్వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. హై రిస్క్ కలిగిన ప్రాంతాలైన రాపూరు, దోమతెరల పంపిణీ చేశాం. జిల్లాలో ఏయే ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ ఉంటుందో వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు దోమ గుడ్లు, ల్వారాలను నాశనం చేసేందుకు మత్స్యశాఖ అధికారుల సహాయంతో గంబూషియా చేపలను వదిలిపెట్టాము.

పరిశీలిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఆఫ్రాన్ పనుల జాప్యాన్ని ఉపేక్షించం..

ప్రజాశక్తి-అనంతసాగరం

సోమశిల జలాశయం రక్షణ పనుల్లో జాప్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి ఇంజనీరింగ్ అధికారులతో కలసి ఆఫ్రాన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆప్రాన్ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. గత నాలుగేళ్లుగా సోమశిల భద్రత విషయమై గత ప్రభుత్వంతో ఏకధాటిగా పోరాటం చేసినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సోమశిల భద్రతపై దృష్టి పెట్టిందని, స్వయంగా ముఖ్యమంత్రే సోమశిల జలాశయాన్ని సందర్శించారన్నారు. పనులు చేస్తామని హామీ ఇచ్చిన కాంట్రాక్టర్ బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నా.. కాంట్రాక్టర్ సహకరించడం లేదని తెలిపారు. తమ ప్రభుత్వానికి కాంట్రాక్టర్లు ముఖ్యం కాదని, సోమశిల భద్రతే లక్ష్యమన్నారు. సోమశిల అభివృద్ధి పనుల జాప్యంపై జిల్లా కలెక్టర్, అధికారులతో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయనవెంట ప్రాజెక్టు ఎస్ఇ వెంకటరమణారెడ్డి, ఆర్‌డిఒ మధులత, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సిపిఎస్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి



సిపిఎస్ రద్దు కోరుతూ చేపట్టిన ఉద్యమాలు నాటికి 20 సంవత్సరాలు నిండాయని యుటిఎఫ్ నాయకులు గాజులపల్లి సుబ్బారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారి కుటుంబ సభ్యులతో ఫ్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 నుండి పాత పెన్షన్ ఒపిఎస్ విధానాన్ని రద్దుచేసి కంట్రిబ్యూషన్ పెన్షన్ సిపిఎస్ విధానాన్ని తీసుకుని వచ్చి 20 సంవత్సరాలు పూర్తయినట్లు గుర్తు చేశారు. సిపిఎస్ జిపిఎస్ యుపిఎస్ మాకొద్దు కేవలం ఒపిఎస్ మాత్రమే కావాలి అంటూ ఫ్లకార్డులు పట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. పిల్లలు తమ నాన్నకు పెన్షన్ ఉంటే తమ జీవితం బాగుంటుందని ఫ్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు.

మంత్రి, ఎంపి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సంగం : మండలంలోని వంగల్లు గ్రామంలోని శ్రీ కామాక్షిదేవి సమేత శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయ మహా కుంభాభిషేక పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. మంగళ వాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చారణలతో మంత్రి, ఎంపికి ఆలయ అర్చకులు, స్థానిక నాయకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. పవిత్ర జలాలతో ఆలయ గోపురాలను సంప్రోక్షణ చేసి వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన విశిష్టతగల భీమ లింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం, కుంభాభిషేక పూజల్లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమన్నారు. గ్రామస్తులు, దాతలు ఆలయాన్ని పునర్నిర్మించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఆలయాల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఆలయాల్లో ఇలాంటి ఉత్సవాలు, ఆలయాల అభివృద్ధి అనే విషయాలను అసలు చూడలేదన్నారు. తొలిసారిగా సంగం మండలం వంగల్లు గ్రామంలో కుంభాభిషేక పూజల్లో పాల్గొనడం మనసుకు చాలా సంతృప్తిగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఆలయాలన్నీ సరికొత్త శోభను సంతరించుకోనున్నాయనీ పేర్కొన్నారు. ఆలయాలు బాగుంటే భగవంతుని ఆశీస్సులతో అభివద్ధి, సంక్షేమంతో రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పగడాల రఘురామయ్య, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కావలి

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి, పాల్గొన్న ప్రజానీకం

ఫిషింగ్ హార్బర్‌తో మత్స్యకార వాతావరణంలో భారీగా తరలి వచ్చిన జన సందోహం మధ్య పండుగ వాతావరణంలో "కావలి - తుమ్మలపెంట రోడ్డు"కు శంకుస్థాపన కార్యక్రమం ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. 14.76 కోట్ల నేషనల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధులతో ఆర్అండ్‌బి ఆధ్వర్యంలో ఈరోడ్డును నిర్మిస్తున్నారు. నిర్లక్ష్యానికి అంతిమయాత్ర అంటూ కావలి పట్టణం నుంచి తుమ్మలపెంట వరకు 9 కిలోమీటర్లు భారీ ర్యాలీతో ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి పాదయాత్ర చేపట్టారు. వేల సంఖ్యలో ప్రజలు, టిడిపి, బిజెపి, జనసేన శ్రేణులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన సమయంలో మహిళలు హారతులు పట్టి ఎంఎల్ఎకు ఘన స్వాగతం పలికారు. దారివెంట తెలుగు తమ్ముళ్లు పూల వర్షం కురిపించారు. తుమ్మలపెంట చేరుకున్న అనంతరం రూరల్ మండల గ్రామాల్లోని మహిళలతో శిలాఫలాకాన్ని ఆవిష్కరింప చేశారు. అనంతరం స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుమొదటి సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 29 సంవత్సరాలు పూర్తి చేసుకొని 30వ సంవత్సరంలోకి అడుగు పెట్టడం జరిగిందని, అలాంటి రోజున నిర్లక్ష్యానికి గురైన తుమ్మలపెంట రోడ్డుకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కావలి రూరల్ మండలంలో ఈరోజు పెద్ద పండుగ రోజు అని తెలిపారు. గత పదేళ్లుగా ఈ రోడ్డుపై అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. గెలిచిన వెంటనే రోడ్డు పూర్తి చేస్తామని ఎన్నికల వేళ చెప్పడం జరిగిందని, ఈరోజు మహిళా మణులతో శంకుస్థాపన చేయించామన్నారు. రోడ్డు శంకుస్థాపనకు విచ్చేయమన్న ఒక్క పిలుపుతో నియోజకవర్గంలోని మొత్తం నాయకులు, కార్యకర్తలు సంఘీభావంగా ఇక్కడకు వచ్చారన్నారు. రోడ్డు, రవాణా, నీటి సౌకర్యాలు ఉన్న ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందన్నారు. 2018లో నారా లోకేష్ ఈ గ్రామానికి వచ్చారని, అప్పుడే రోడ్డు వేసేందుకు అనుమతి ఇవ్వడం, నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ఎంఎల్ఎ 'జలగ'లా మారి ఐదేళ్లుగా ప్రజల రక్తం తాగాడని విమర్శించారు. ఈ రోడ్డు నిర్మాణానికి గత ఎంఎల్ఎ కమిషన్లు అడిగారని, రోడ్డుకు అవసరమైన గ్రావెల్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని, కాంట్రాక్టర్లు భయభ్రాంతులకు గురిచేశారన్నారు. అదే కాంట్రాక్టర్‌తో ప్రస్తుతం తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం చేయిస్తున్నామని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి రోజున రాజుపాలెం - ఇసుకపల్లిరోడ్డు ప్రారంభిస్తామని తెలిపారు. దగదర్తి - బుచ్చి రోడ్డు నిర్మాణం కూడా త్వరలో చేపడుతున్నట్లు తెలిపారు. తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం డిసెంబర్ 31వ తేదీలోగా పూర్తి చేసి, నూతన సంవత్సర వేడుకలు ఆ రోడ్డుపై నిర్వహించుకునేలా చూస్తామన్నారు. తాను లోకల్ అని, ప్రజలతో ఉన్నానని, కావలిని కాపు కాస్తా అని తెలిపారు. ప్రధాని మోడీ చేతుల మీదుగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభం అయిందని, త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇక్కడికి వస్తారని, హార్బర్ సందర్శిస్తారని, మత్స్యకారులకు అవసరమైన బోట్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఫిషింగ్ హార్బర్ వల్ల మత్స్యకారులు జీవితాల్లో వెలుగులు వస్తాయన్నారు. ఫిషింగ్ హార్బర్, దామవరం ఎయిర్ పోర్ట్, రామాయపట్నం పోర్ట్‌తో కావలి పారిశ్రామిక క్యారిడార్‌గా మారబోతోందన్నారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తికాకముందే కావలిలో పరుగులుపెడుతున్న అభివృద్ధి చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్అండ్ బి అధికారులు, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పమిడి రవికుమార్ చౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, పోతుగంటి అలేఖ్య, సింగంశెట్టి పద్మావతి శ్రీదేవి, జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ అలహరి సుధాకర్, నియోజకవర్గంలోని అన్ని మండలాల టిడిపి, బిజెపి, జనసేన పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఆరోగ్యకేంద్రం నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి మర్రిపాడు

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి ఆనం, ఎంపి వేమిరెడ్డి

మండలం కృష్ణాపురంలో రూ2.65 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ఆదివారం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి భూమిపూజ చేశారు. అనంతరం అటవీశాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవంలో భాగంగా మంత్రి, ఎంపి మొక్కలు నాటారు. మంత్రి, ఎంపి రాకతో మెట్ట ప్రాంతాల్లో అడుగడుగునా ప్రజానీకం ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరినీ మంత్రి, ఎంపి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన మెట్టప్రాంత మండలం అని, రెండు జాతీయ రహదారులతో పాటు మరో నూతన జాతీయ రహదారి, రైల్వే ప్రాజెక్టు, సాగునీటి ప్రాజెక్టులతో మండలం ముఖచిత్రం మారనుందన్నారు. మండలానికి సోమశిల జలాలను అందించి ప్రతి ఎకరాను సస్యశ్యామలం చేస్తామన్నారు. సోమశిల ఆనం సంజీవరెడ్డి హైలెవెల్ కెనాల్ పనులు త్వరలో మొదలుకానున్నాయని, పడమటి నాయుడుపల్లి, పొంగూరు రిజర్వాయర్లను పూర్తి చేసి చెరువులకు నీళు అందించి మండలానికి సాగునీరు, తాగునీరు అందిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం సోమశిల జలాశయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, దాంతో సోమశిల భద్రతకే ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే సోమశిల జలాశయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించి సోమశిల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారన్నారు. దాంతో ఆఫ్రాన్ మొదలయ్యాయన్నారు. రానున్న ఐదేళ్లలో ఆత్మకూరు నియోజకవర్గం లో పెద్దఎత్తున అభివృద్ధి పనులను మొదలుపెట్టి పూర్తి చేయనున్నా మన్నారు. కృష్ణాపురంలో ఆసుపత్రి నిర్మాణంతో మెట్టప్రాంత వాసులకు మెరుగైన వైద్యసేవలు లభిస్తాయన్నారు. విశాలమైన ఆస్పత్రి నిర్మాణంతో పాటు భవిష్యత్తులో వైద్యులు, సిబ్బంది నివాసాల కోసం మూడు ఎకరాలు స్థలం కేటాయించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. భవిష్యత్ తరాల అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పెంచే బాధ్యతను తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. అన్ని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు మొక్కలు నాటాలన్నారు. గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనుల్లో స్థానిక నాయకులు, ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరుకు ప్రాతినిధ్యం వహించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని ఎంపి వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డి అన్నారు. సీనియర్ నాయకులు, అనుభవజ్ఞులైన ఆనం రామనారాయణ రెడ్డి మంత్రిగా, ఆత్మకూరు ఎంఎల్ఎగా ఉండడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమని తెలియజేశారు. మర్రిపాడు బాగా వెనుకబడిన మండలం అని, ఇక్కడ అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాంతంలో తాగు, సాగునీటి సమస్య పరిష్కారంపై ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రూ.500 కోట్ల నిధులను విడుదల చేశారన్నారు. ఈ ప్రాంతంలో ఇంతపెద్ద ఆస్పత్రిని నిర్మించేందుకు నిధులు మంజూరు చేయడంపై సిఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సుమారు 25వేల మందికి ఈ ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు లభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత, జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, డిఎఫ్ఒ చంద్రశేఖర్, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఐతెంపాడులో వ్యక్తి దారుణ హత్య

ప్రజాశక్తి-దగదర్తి : ఎఎస్‌పేట మండలం వినాయక నగర్‌కు చెందిన నాగూరు ప్రభయ్య (40) ఐతెంపాడులో దారుణహత్యకు గురైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. అయితేంపాడు గ్రామానికి చెందిన కొందరు గొర్రెలు కాపరులు అటవీ ప్రాంతంలో మేత కోసం వెళ్లగా కాలవలో మృతదేహం తేలి ఉండటం గమనించి, మృతదేహాన్ని పరిశీలించగా చెన్నూరుకు చెందిన వ్యక్తిగా అనుమానం రావడంతో చెన్నూరులోని గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా ఎఎస్‌పేట వినాయక నగర్ చెందిన వ్యక్తి అని చెప్పడంతో వెంటనే పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వడంతో దగదర్తి ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకుని ఎఎస్‌పేట సంబంధించిన ఎస్ఐకు సమాచారం ఇవ్వడంతో నాగూరు ప్రభయ్య ఇంటికి వెళ్లి అడగ్గా ఉదయం ఫోన్ వచ్చిందని అప్పుడే ఇంట్లోంచి వెళ్లిపోయాడని సమాచారం ఇవ్వడంతో ఈ విషయాన్ని దగ్గర పోలీసులు సమాచారం ఇవ్వడంతో దానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

అమృతధార కోన కాలువ శుభ్రం

ప్రజాశక్తి-ఉదయగిరి

శుభ్రం చేసిన సంస్థ సభ్యులు

వందల యేళ్ల కాలం నుండి పట్టణ ప్రజల దాహార్తిని తీరుస్తూ అమృత ధారగా పేరు గాంచిన కోననీటి కాలువను ఆదివారం మన ఫౌండేషన్ సభ్యులు, టిడిపి నాయకులు శుభ్రం చేశారు. దుర్గం కొండపై నుండి స్థానిక పట్టణ ప్రజల దాహార్తిని తీరుస్తున్న సంజీవిని కోన కాలువ మరమత్తులకు నోచుకోక పూడిపోయి నీళ్ల సరిగా రావడం సరిగ్గా రాకపోవడంతో మన ఫౌండేషన్ సభ్య దృష్టికి రాగా ఈ నీళ్ళ కోసం ఉదయగిరి ప్రజలు 3 కిలోమీటర్ల ప్రయాణించి కోన నీటి తెచ్చుకుంటున్న విషయంపై ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సూచనల మేరకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన ఫౌండేషన్ అధినేత మాజీ ఎంఎంసి చైర్మన్ మన్నేటి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, మన ఫౌండేషన్ సభ్యులు శ్రామికుల తో పాటు వారు కూడా శ్రమించి కోన కాలువను పూర్తిగా శుభ్రం చేసి బ్లీచింగ్ వేశారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణ ప్రజలు ఎంఎల్ఎ కాకర్ల సురేష్ మన్నేటి వెంకటరెడ్డికి అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు మన ఫౌండేషన్ సభ్యులు గూడూరు వెంకటేశ్వరరావు, మా భాషా, గాజుల బాబు, మట్ల రామయ్య, లక్ష్మయ్య, అంకయ్య, ఖాన్‌సా, అర్షద్ పాల్గొన్నారు.

ఉద్యోగస్తులకు సేవలే.. రివార్డులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ తప్పనిసరి అని, అయితే వారు విధుల్లో ఉండగా చేసిన సేవలు గుర్తిండి పోతాయని అవే వారికి పెద్ద రివార్డులు అని రహదారులు, భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరు ఎం.గంగాధర్ అన్నారు. ఆత్మకూరు ఆర్అండ్‌బి వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వై.శ్రీనివాసులు పదవీ విరమణ కార్యక్రమాన్ని ఆదివారం నెల్లూరుపాలెం వద్ద ఉన్న ఆ శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఇఇ వై.మురళీకృష్ణ, డిఇ మదన్‌మోహన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ శ్రీనివాసులు గత 35 సంవత్సరాల పాటు వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా విధులపై అంకితభావంతో విశేష సేవలు అందించారని, ఉన్నతాధికారులకు క్షేత్రస్థాయిలో సహకరించాలని కొనియాడారు. అతని సహచరులు పలువురు ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు పద్మావతి దంపతులను అధికారులు సిబ్బంది శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆయన జీవితాంతం ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శాఖ డిఇఇ (క్వాలిటీ) శివయ్య, ఎఇలు అనిల్, అన్వేష్, ఎంపిడిఒ కార్యాలయ ఎఒ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్లు ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్లాంట్ ప్రారంభిస్తున్న మంత్రి ఆనం, ఎంపి విపిఆర్

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ అమృతధార పేరుతో నిర్మించిన రెండు మినరల్ వాటర్ ప్లాంట్లను ఆదివారం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి మంత్రి ఆనంరామనారాయణ రెడ్డి ప్రారంభించారు. బ్రాహ్మణపల్లి ఎస్‌సి కాలనీలో ఒక వాటర్‌ప్లాంట్, మెయిన్ గ్రామంలో మరో వాటర్ ప్లాంట్‌ను మంత్రి, ఎంపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే గొప్ప హృదయం ఉన్న వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని ఆయన సేవాభావాన్ని కొనియాడారు. పేదలకు మంచి చేయాలని ఉద్దేశంతోనే అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. మెట్టప్రాంతాల్లో ప్రజల దాహార్తి తీర్చేందుకు విపిఆర్ ఫౌండేషన్ పేరుతో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నారని తెలిపారు. అనంతరం నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల తాగునీటి ఇబ్బందులు తీర్చాలనే లక్ష్యంతోనే సేవా భావంతో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2017లోనే ఉదయగిరిలో ఆర్ఒ ప్లాంట్లను ప్రారంభించామన్నారు. ఈ ప్రాంతాల్లో ఫ్లోరోసిస్ సమస్య ఎక్కువగా ఉండటంతో వాటర్ ప్లాంట్లను సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తొలుత వాటర్ ప్లాంట్లను ప్రారంభించి మహిళలకు మంచినీటిని అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

శ్రీ నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S No.47/2023

కుమారి రమణయ్య ...వాది

వర్సెస్

వైరింగం చిన్నచిట్టి ...ప్రతివాది

ప్రకటన

టు

వైరింగం చిన్నచిట్టి తండ్రి లేట్ రామస్వామి, హిందు, వయస్సు 60 సం॥, రేగడిచిలక గ్రామము, కొడవలూరు మండలము, రాచర్లపాడు పోస్టు, నెల్లూరు జిల్లా.

ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనవగా వాది దగ్గర తీసుకున్న బాకీకి నిమిత్తము మీరు వాది పేరున ప్రామిసరీ నోటు వ్రాసిచ్చినారు. సదరు ప్రామిసరీ నోటు తాలూకా బాకీని మీ ద్వారా రాబట్టుకొనుటకు వాదిపై కోర్టులో మీపై దావా వేసియున్నారు. సదరు కోర్టువారు సదరు దావా సమన్లు పలుమార్లు మీకు పంపిన జారీ కానందున పై కోర్టువారు మీ హాజరు నిమిత్తము పై కేసును వాయిదా తేది 13.09.2024 వేసియున్నారు. కావున మీరు ఆ రోజు ఉదయం 10:30ని॥లకు హాజరై మీకు గల అభ్యంతరం తెలుపుకొనవచ్చును. లేనిచో మీ పరోక్షమున అభ్యంతరం లేదని పై కేసును ఆక్షేపణలు లేవని కోర్టు తీర్మానించెదరు.

ఇట్లు

ఆశ చెంచుక్రిష్ణయ్య, B.Com, B.L

కుమారి నిత్య, B.Sc, LLB

వాది తరపున న్యాయవాదులు, నాయుడుపేట.